# యమకింకరులు



సం క్రాంతి పండగ ఇంకా వారం రోజులుందనగా ఖండాంతర వాసుల్లా అల్లుళ్లూ, కూతుళ్లూ దిగారు ఒక్కసారిగానే. కూడా పిల్లల దండు పదిమంది.

భార్య పైడిమాంబ బతికుంటే ఎంత సంబరపడునోకదా అని కోటిలింగయ్యకు కళ్లు చెమర్చాయి.

అరవైయ్యేళ్ల ఆయనకు బాదరబందీలు లేవు. వస్తున్న పెన్షన్ సొమ్ము ఉన్న లక్షలతో పాటు వట్టినే పెరిగిపోతోంది. పెద్దల్లుడు ఆయుర్వేద డాక్టర్. అస్సాంలో అతని ప్రాక్టీస్ అదిరిపోతోంది.

రెండో అల్లుడు రాజస్థాన్‌లో హోమియో

**సింహమూర్తి**

డాక్టర్. కన్సల్టింగ్ ఫీజే వంద రూపాయలతనికి.

మూడో అల్లుడు మైసూర్లో అల్లోపతిక్ డాక్టర్. ఇంగ్లీషు వైద్యంలో ఉద్దండుడు. కోటిలింగయ్యకు కాస్తంత వార్ధక్యపరమైన రోగాలు చుట్టుముట్టాయి. ముగ్గురు డాక్టర్లకి అక్కరాలా మామనైన నాకీ రోగాలు లెక్కేమిటని ఆయన ఎప్పట్నుంచో చాలా గర్వంగా ఉంటున్నాడు. రాక రాక వచ్చిన అల్లుళ్ల సంబరంలో ఆయన డబ్బు ఎన్నికల సమయంలో సొమ్ము

లా విసిరి పారేస్తున్నాడు. రాత్రి పది దాటింది. ఆరు బయట అరుగుమీద పడుకున్న కోటి లింగయ్య కొంచెం దగ్గాడు. పెద్దల్లుడు ఆనం దరావు ''మామగారూ! మీరు దగ్గుతున్నారేం టి?'' అంటూ బెన్ జాన్సన్‌లా పరుగెత్తు కొచ్చాడు లోన్నుంచి. ''ఆ అప్పుడప్పుడూ ఏదంతేలెండి అల్లుడు గారూ!'' అన్నాడు తనని కూడా కనిపెట్టి సేవ చేసే చెట్టంత మనుషులున్నారన్న గర్వంతో.

ఇంతలోకి రెండో అల్లుడు హరి నారా యణ ఊడిపడ్డాడు సరాసరి తన రూంలోంచి పోల్ జంప్ చేసినట్టు.


''ఈ మహమ్మారికేమైనా మందు వాడు తున్నారా మామగారూ?'' నాలుగు వంకర్లూ, ఎనిమిది దీర్ఘాలూ ఉన్నాయి ఆ ప్రశ్నలో.

''వార్ధక్యం తరుముతుంది కదూ అల్లుడు గారూ!''అంటూనే ఖంగు ఖంగున దగ్గాడు ముసలాయన.

లాంగ్ జంప్ మీద మూడో అల్లుడు అలో క్ వచ్చేసి''అదేంటి మామగారూ? ఆయాస పడుతున్నారు?''అంటూ తాను ఆకంగారులో ఆయాసపడుతూ ఖాళీ కుర్చీలో కూలబడ్డా డు.

''దగ్గు తర్వాత ఆయాసం అంటే, దగ్గు వల్ల వచ్చే ప్రకోపమే ఆయాసం. దగ్గే ముఖ్యంగాని వైద్యంలో ఆయాసానికి అసలు ఆలోచనే లేదు'' అన్నాడు ఆనందరావు.

''కొందరికి దగ్గు ఉండొచ్చు. ఆయాసం లేకపోవచ్చు, దగ్గూ, ఆయాసమూ ఉందంటే రోగ లక్షణమే వేరు. హోమియో ఈ విష యం చాలా సీరియస్‌గా తీసుకుంటుంది'' అన్నాడు హరినారాయణ తీక్షణంగా. ''దగ్గుకి




''అప్పులిచ్చి నీ ఆస్తంతా పోగొట్టుకున్నా వా? ఇంతకీ అప్పులు ఎవరెవరికి ఇచ్చావు?'' రంగారావుని అడిగాడు రమణారావు.

''నీ అయిదుగురు అల్లుళ్ళకి'' చెప్పా డు రంగారావు.

- వాయిల రమణమూర్తి, పార్వతీపురం.

చాలా కారణాలున్నాయి బ్రదర్. అంటే మన లైఫ్‌లో వైఫ్‌లాంటి ముఖ్యమైన వ్యక్తులు పోవ డంతో స్ట్రైన్ బ్రెయిన్ మీదే కాదు, ఊపిరి తిత్తుల మీద కూడా ఉంటుంది.''

''అబ్బెబే! అత్తగారు పోయి అయిదు సంవ త్సరాలయ్యింది. మామగారు నవనాడులూ కుంగి పోతే ఇంకా వైఫేమిటి?— దీనికి ఒకటే మందు. ఏకోత్తర వృద్ధి మహలక్ష్మీ విలా స రసము''అన్నాడు ఆనందరావు తన మందుకి తిరుగులేదన్నట్టు.

హరినారాయణకి ఒళ్లు మండిపోయింది, అలా ఆనందరావు తనని డామినేట్ చేస్తున్నా డని.

''చూడు బ్రదర్, ఆయుర్వేదం ప్రకారం ఏదో భస్మం దులిపేశావ్. అసలు రోగి తత్వ మేమిటి?— ఇతర మానసిక, శారీరక రోగాలే మిటో ఆలోచించారా? చూడండి మామగా రూ! మీకు గుండెనొప్పి ఉంది కదూ''అడి గాడు హరినారాయణ.

''లేదు బాబూ''

''మేమొచ్చిన సంతోషంలో దాన్ని మరిచిపోయి ఉంటారు. ఉండే ఉంటుంది మీకు, ఉంది.

మీకు ప్రొద్దున్నే వికారం, పైత్యం, వాంతి వచ్చినట్టూ ఉంటుంది కదూ?''

''అహ! అదేం ఉండదు అల్లుడు గారూ!''

''మీరు మరిచిపోయి ఉండొచ్చు మీకు ఇవన్నీ ఉన్నాయి''గట్టిగా వాదించేస్తున్నాడు హరినా రాయణ.

''అబ్బే! అప్పుడప్పుడూ కాళ్ల నొప్పులు మా త్రం.''కరెక్ట్ కాళ్ల నొప్పికీ వాంతికీ సంబంధం ఉంది అన్నాడు హరినారాయణ.''

''హల్లే బ్రదర్! పొద్దున్నే వాంతి చేసుకోవడా నికి మామగారేమైనా కడుపుతో ఉన్నారనా?'' అలోక్ అలా అనేసి నాలిక కరుచుకున్నాడు.

''రాను రాను నన్ను పట్టుకుని గర్భిణీ అంటా రేంటయ్యా?''కోటి లింగయ్యకు సగం ఏడుపు తన్నుకొచ్చింది.

ఇలా రోగి తత్త్వం ప్రకారం మందు సెలక్ట్ చేసుకోవాలి బ్రదర్. హోమియోలో ఒక్క డోసు చాలు. అదే కాలీ బ్రైకోమికవ్. ''

''చూడండి బ్రదర్స్! మనం బతుకుతున్నది ఏంటీ బయోటిక్ యుగంలో. ప్రతి రోగం వెనుకా ఓ సూక్ష్మ క్రిమి ఉంటుంది. లేదా ఓ రసాయనిక మార్పు ఉంటుంది''అన్నాడు సైన్స్ తెలిసిన అలోక్.


''ఈ ఇంగ్లీషు మందులొచ్చినప్పట్నుంచీ మనుషులకీ పైర్లకీ మునిసిపాలిటీ కాల్వలకీ ఒకే రకం మందు స్ప్రే చేసి పారేస్తున్నారు. దేశీయ వైద్యమైన సిద్ధమకర ధ్వజం, స్వర్ణ క్రవ్యాద రసం, మధుస్నుహీ రసాయనం లాటి దివ్య మైన ఔషధాలు మరచి పోతున్నారు'' అం టూ చాలా గొప్పగా ఫోజు పెట్టాడు ఆనంద రావు.

ముగ్గురు అల్లుళ్లకూ దాని మీద వాదోపవాదా లు జరిగాయి ఓ అరగంట సేపు.

కోటిలింగయ్య తలపట్టుకు కూర్చున్నాడు.

''మామగారూ! మీకు తల నొప్పా? అయితే బ్రయోనియా థర్టీ పొటన్సీ''అంటూ రెం డో అల్లుడు, ఓ ఎనాఫిన్ చాలు అంటూ అలోక్.

అర్ధరాత్రి ఈ గొడవ భరించలేక ముగ్గురు అక్కా చెల్లెళ్లూ విఠలాచార్య సినిమాలో



దయ్యాల్లా అక్కడ ఊరికి పడ్డారు.

అక్కచెల్లెళ్లకు మరో తగువు జరిగింది. నా మొగుడు మేధావి అంటే నా మొగుడు మేధావి అంటూ తెగ దెబ్బలాడారు.

అల్లుళ్ల చేత తనకీళ్ల నొప్పులకు వైద్యం చేయించుకోవచ్చుగదానని చూస్తున్నాడింత కాలం. తనకి కీళ్ల నొప్పని వాళ్లకి చెబితే ఏ కీలుకి ఆకీలు తీసి పారేస్తారని భయంతో ఉండ మట్టుకు పోయాడు ముసలాయన.

తెల్లవారింది మొత్తంమీద.

'ఉదయం' పేపరు ఇచ్చి వెళ్లాడు కుర్రవాడు.

''అల్లుళ్ల చేతిలో మామ హతం'' అని మొదటి పేజీలోనే చదివాడు కోటిలింగయ్య. చలి పోయి చెమటల్లు పోసింది శరీరం.

పాలుపోసే రాముడు వచ్చి ''బాబయ్యా! తమకి ముగ్గురు అల్లుళ్లూ డాక్టర్లే మీ కెన్ని రోగాలొచ్చినా పరవానేదు''అన్నాడు విషయం తోవలోకి తేవాలని.

కోటి లింగయ్యకిలోన భయంగానే ఉంది. నోరు మూసుకుని పేపర్లో మునిగిపోయాడు.

పాలరాముడు మెల్లిగా ఆనందరావు దగ్గరకెళ్ళి తన నడుంనొప్పి గురించి చెబుతూంటే హరి నారాయణా, అలోక్ కల్పించుకున్నారు.

రోగుల్లేక చేతులు దురదెక్కి పోతోందేమో పాలరాముణ్ణి లోన గదిలోకి తీసుకెళ్లారు.

''బాబోయ్! నా నడుం, నా కాళ్లు నా మెడ బాబోయ్ బాబోయ్'' అన్న కేకలు అస్పష్టంగా వినిపించాయి కోటి లింగయ్యకు.

పలభై నిముషాల తర్వాత పాల రాముడు పేడ పేడయ్యి బయట పడ్డాడు. నడ్డి మీద రెండు చేతులూ వేసుకుని నడవలేక ఈడ్చుకుంటూ నడుస్తున్నాడు.

''వారేయ్ రాముడూ! అదేంట్రా అలా తయారయ్యావ్?'' అడిగాడు ముసలాయన కంగారెత్తి.

''సంపేశారు. మీ ముగ్గురు అల్లుళ్లూ నన్ను పరీచ్చ సేత్తానని ఒల్లు మెలిదిప్పి, యెముకల్ని ఇరగ్గొట్టేశారు బాబయ్యా'' అంటూ అక్కడే వెల్లకిలా పడిపోయాడు.

కోటి లింగయ్యకు కోపం రెచ్చింది. కాని ఏమన్నా అల్లుళ్లు కోపగించుకుంటారు. కూతుళ్లు యుద్ధం ప్రారంభిస్తారు. తాను చస్తే యేడ్చే దిక్కు ఉండదు.



''ఏమేవ్ అన్నం పెట్టవే. కడుపులో గుర్రాలు పరుగెడుతున్నాయి'' భర్త హడావుడి పడిపోయాడు.

''అలాగే వుండండి. వాటికి ముందింత గడ్డి తెస్తా. తర్వాత మీకు'' భార్య ప్రేమగా చెప్పింది.

— మేడిచర్ల సూర్యప్రకాశరావు,
రామరాజు లంక.

మర్నాడు పాల రాముడు పాలు తేలేదు. ఎందుకు రాలేదానని ముసలాయన మనిషిని పంపితే ఆ ముగ్గురు అల్లుళ్లూ ఉన్నంత కాలం ఆ ఇంటినీడలకి రానని కబురంపాడు.

కోటి లింగయ్య నలతగా ఉన్న టైగర్‌ని తీసుకుని పశు వైద్యశాలకు బయలుదేరాడు. అది గమనించాడు ఆనందరావు.

''మామగారూ! మన కుక్కకి మంచి మందు అర్జునారిష్టలో పంచామృత భస్మం కలిపి నాలుగు డోసులిస్తే చాలు'' అంటూ అతనే మార్కెట్‌కి వెళ్లి మందు తెచ్చి వేశాడు.

''ఆయుర్వేదం లాభం లేదు మామగారూ! సల్ఫర్ కార్టిజోన్స్, ఎనాల్జిసిక్స్ పడాల్సిందే'' అంటూ అలోక్ మార్కెట్ నుంచి కొన్ని మందులు తెచ్చి కుక్కకి వేశాడు.

''వీళ్ల మెడికల్ సిస్టమ్ అంతా ఫ్రాడ్ మావయ్యా అంటూ హరినారాయణ బ్రయోనియా తవుజండ్ పొటన్సీ ఒక్క డోసు వేస్తే మన టైగర్, టైగర్ తాతై పోతుంది'' అనేసి తిన్నగా మార్కెట్‌కెళ్లి మందు తెచ్చి కుక్కకి వేసిన తర్వాతే హరినారాయణ భోంచేశాడు.

కుక్క మొరిగి మొరిగి ఆ ముగ్గురి అల్లుళ్ల వంకా బాధగా, దిగులుగా చూపి చూసి ఏదో చెప్పాలని ప్రయత్నిస్తూ నోరు లేని పాపం ఆ జీవి కడకి గిజగిజా తన్నుకుని చచ్చిపోయింది. మనిషికన్నా విశ్వాసంగా బతికి తనను అన్ని వేళలా రక్షించిన నోరు లేని జీవిని వీళ్ల పోటీ వైద్యంతో చంపేసినందుకు లోలోన తిట్టుకున్నా, నోరెత్తి ఒక్క మాటనలేదు. ఒక విధంగా తనకీ ఆ కుక్కలాటి చావే వస్తుందేమో నన్న భయం ఊపేసిందా ముసలాయన్ని.


''మావయ్యగారూ! మీరు బెంగ పడ్డారు కదూ, కుక్క పోయినందుకు?'' అడిగారు అల్లుళ్లు.

''మీ అత్తయ్య పోయినప్పుడైనా నేనింత బాధ పడలేదు. గుండె బద్దలయ్యింది. ఇక నేను బతకడం వృధా'' అంటూ కన్నీళ్లు తుడుచుకున్నాడు ముసలాయన.

''మామగారు ఇక తాను బతకనంటున్నారు ఏదో ఘోరం జరగొచ్చు'' అంటూ ఇల్లంతా చాటింపు వేసి, అందర్నీ అక్కడ సమావేశ పరిచాడు హరి నారాయణ.

కోటి లింగయ్య శూన్యంలోకి చూసి చూసి చాలా సేపు ఆలోచించాడు. ముగ్గురు అల్లుళ్ల ముఖాల్లోకి లోతుగా చూసి, గుండెల్లో గునపం దిగినట్టు పెద్దగా నిట్టూర్చి తల పక్కకు తిప్పుకున్నాడు.

మర్నాడు పొద్దు పొడిచింది. ముసలాయన కనిపించలేదు. నా గురించి వెదికించకండి కోటిలింగయ్య అన్న ఓ కాగితం కనిపించింది టేబిల్ మీద.



ఇక నేను బతకడం వృధా అన్న ముసలాయన మాటలు గుర్తు తెచ్చుకున్నారు కడకి.

కూతుళ్లు ఘొల్లుమన్నారు. అల్లుళ్లు తలలు బాదుకున్నారు. పండగని రప్పించి దినం చేయించుకుంటున్న మామగారి తెలివికి లోలోన తిట్టుకున్నారు.

కోటి లింగయ్య ప్రాణం తీసుకునే ఉండొచ్చు ఈ అల్లుళ్ళ బాధపడలేక అని పాల రాముడు ప్రచారం చేశాడు.

మూడో రోజున ఊరికి మూడు మైళ్ల దూరంలో నది పక్కన ఓ గుర్తు తెలియని శవం పడుందని కబురొస్తే ముగ్గురు అల్లుళ్లూ వెళ్లారు. ముఖం, శరీరంలో చాలా భాగం చేపలు తినేశాయి. అదే కోటి లింగయ్య శవమని రెండెడ్ల బండి మీద ఇంటికి తెచ్చారు.

శవ స్నానం చేయించి కుళ్లిన ఆ దేహానికి కాస్తీ పౌడర్లూ, సెంట్లూ చల్లి పాడెక్కించడానికి సిద్ధంగా ఉన్నారు.

అమాంతంగా కోటి లింగయ్య తన తొంభై యేళ్ల మామగారితోనూ, ఎనభై అయిదేళ్ల అత్తగారితోనూ ఊడి పడ్డాడు.

అత్తమామల్ని తన రక్షకులుగా తెచ్చుకున్నాడు ముసలాయన ప్రాణ భయంతో.

జరుగుతున్న శవాలంకరణ చూసి ఎవరిదీ శవం బాబూ? అన్నాడు కోటి లింగయ్య.

"మీదే మావయ్యా"అన్నారు అల్లుళ్లు మతిపోయి.

కోటిలింగయ్య అత్తగారు ఖయ్యిన లేచింది.

"నిక్షేపంలా నా అల్లుడు బతికుంటే ఎవడిదో దిక్కులేని శవాన్ని తెచ్చి మా మామగారు చచ్చిపోయారని దానికి అంత్యక్రియలు చేస్తారా? మీ ముగ్గురు పోటీ వైద్యంతో తనని చంపుతారని భయంకొద్దీ మా ఇంటికి పరుగెత్తుకొచ్చాడు బిడ్డ"అంటూ వాళ్లందర్నీ తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టి ఎండ బెట్టింది.

"మీ ముగ్గురు అల్లుళ్లనీ శుభమా అంటూ సంక్రాంతికి పిలిస్తే మీ వైద్యంతో నా బంగారం లాటి అల్లుణ్ణి పైకి పంపించెయ్యాలనుకున్నారటయ్యా? మీరున్నంత కాలం మా అల్లుణ్ణి కంటికి రెప్పలా కాపాడుకుంటాము. మీరు అందరికీ డాక్టర్లు కావొచ్చునేమోగాని మీ మామగారి పాలిటి యమకింకరుల్లా తయారయ్యారు కదటయ్యా!"అంటూ కోటి లింగయ్య మామగారు యమధర్మరాజులా ఉగ్రుడైపోయాడు. ●

# ఏడనున్నావో.. ఎక్కడున్నావో...

అనుభవాలు చేదుకావచ్చు. జ్ఞాపకాలు మాత్రం ఎన్నటికి తీపే! అంచేత ఏనాడో మీకు దూరమైన మిత్రుల్ని కలుసుకునేందుకు రహదారి ఈ శీర్షిక. ఆనాటి మీ స్నేహితులకి ఉత్తరం రాసి పంపండి. ఈ రకంగా మీ కళ్ళు కాయలు కాయకుండానే కలుసుకోవచ్చు.


మీ ఉత్తరాలు పంపవలసిన చిరునామా

ఏడనున్నావో... ఎక్కడున్నావో...

ఉదయం నవతరం వారపత్రిక 7/1, అజామాబాద్, హైదరాబాద్–20

నా ప్రియ నేస్తం!

ఎలావున్నావు. బహుశా గతాన్ని మార్చిపోలేక మధనపడుతున్నావనుకుంటున్నాను. అది అంత మంచిదికాదు. జీవితంలో మనం కోరుకున్నవన్ని సాధించగలిగితే అంతగా థ్రిల్ వుండదు. పరిస్థితులు ఎప్పట్లా వుండవు, 'అదృష్టంతో పోటీపడటం కూడా సాధ్యం కాదేమో! ఆలోచించు నీవు ఎలాంటి పరిస్థితుల్లో వున్నాసరే మనల్ని శాసించగలిగే ఈ జీవితంతో రాజీపడిపోయి, పంతాలు, పట్టింపులు మరచిపోతావని ఆశ.



నీ మిత్రుడు·
చంద్రశేఖర్ గౌడ్
ముక్తల్, మహబూబ్‌నగర్– 509 208

నా పద్మా......

ఎక్కడున్నావే? నిన్ను తలుచుకోని క్షణం లేదు, చదువుకునే రోజుల్లోని నీ కలలు నిజమయ్యాయి. నువ్వు డాక్టరువయ్యావు కాని ఏదీ తెల్లకోటు తొడుక్కున్న నిన్ను చూడాలన్న నా కోరిక తీరలేదుగా.

ఆనాటి బాల్యం ఆ స్నేహపు మధురిమ ఆ తియ్యటి జ్ఞాపకాలు ఇంకా ఇంకా మనసు పొరలలో ఈ చిన్ని గుండెలో ఇమిడే ఉన్నాయి.

రాచఉసిరికాయలు తింటూ లెక్కల హోంవర్కు.. చేయకపోతే మాథ్స్ భారతీ టీచరు తిట్లు తలుచుకుంటు క్లాసుకు పరిగెత్తుకెళ్ళి, రోజులు అబ్బ...రోజులు ఎంత తొందరగా గడిచిపోయాయి.. పాదరసంలా కాలం జారిపోయిందికదు. మనవాళ్లంతా ఏరి ఎక్కడున్నారు. ఆనాటి స్వేచ్ఛా విహంగాలకు నేటి బాంధవ్యపు సంకెళ్ళకు ఎంత తేడా. ఎందుకో ఏమిటీ దుఃఖం గొంతుకు అడ్డం పడుతోంది. ఇది నువ్వు చదువుతావో లేదో, అన్నట్లు అప్పుడెప్పుడో తీసుకున్న నా అడ్రస్సు భద్రంగా ఉందిగా? అయితే వెంటనే ఉత్తరం రాయి.

నీ
లీల